Assembles Of The Living Elohim, India Presents..................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం




Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038, 99493-00230

Postal Regd. No. H/APM/01 Valid upto December 2009
Posted on 30th of Every Month
Annual Subscription Rs.50/-

To
Bro./Sis,

Special Edition For Oneness

# యషువ మెస్సీయ కుమారత్వము

ఎలోహీం తత్వమునందలి ఏకత్వమును మనము విపులముగా గ్రహించునట్లు యషువ మెస్సీయనకు వాడబడిన **కుమారుడు** అను బిరుదుల యొక్క వివరమును గ్రహించుట ప్రధానమైన అంశముగా బోధించుకొనెదము. మనుష్య కుమారుడు, దావీదు కుమారుడు,ఎలోహీం కుమారుడు, అద్వితీయ కుమారుడు, అను మాటల భావమును గ్రహించెదము.

**మనుష్యకుమారుడు :** ( మత్తయిలో 27, మార్కులో 14, లూకాలో 25, యోహానులో 12 ) మత్తయి సువార్త . 8 : 20; 11 : 19; 13 : 41 మరియు మత్తయి 13 : 53 - 56 - లూకా.8 : 19-21 -2 : 1-5 సరిపోల్చి చదివిన యెడల యషువ మెస్సీయ - యోసేపు మరియల కుమారుడనిపించుకొనుటకు ఒప్పుకొనలేనట్టు మనకు తెలియనగును. ఆదికాండము 3:15 నందు స్త్రీ సంతానముగా తానే ముందుగా ప్రకటించుకొనిన కారణమున మనుష్య కుమారుడుగా యషువ అంగీకరించబడవలసి వచ్చెను.

1. యేసేపు రక్తమును పంచుకొని రాలేదు గనుక యషువ మెస్సీయ మనుష్య కుమారుడు కాదు. మత్తయి 1:20

2. పరిశుద్ధాత్మవలన కుమారుడుగా అవతరించినాడు గాన యషువ మనుష్యకుమారుడు కాదు. మత్తయి. 1:18;

3. యషువ మెస్సీయ ఆకారమునందే మనుష్యుడు. ఫిలిప్పీ 2:7-8;

4. రక్తమాంసములలో మన నిమిత్తము పాలివాడైన కారణమునుబట్టి యషువ మెస్సీయ మనుష్యకుమారుడు కాడు. హెబ్రీ. 1:15-16;

5. యషువ శరీరమునందు ప్రత్యక్షమైనాడేతప్ప ఆయన మనుష్యకుమారుడు కాడు. 1 తిమోతి 3 :16 మనుష్యుడు కానివాడు లేక మహిమాస్వరూపియైన ఎలోహీం మానవునిగా వచ్చినందువలన మనుష్యకుమారుడు అనేది యషువ మెస్సీయనకు కేవలము బిరుదు మాత్రమే అగును. యషువ మెస్సీయ మానవుడైతే ఆయనను మనుష్యకుమారుడని పిలుచుట ఎందుకు ?

**<u>దావీదు కుమారుడు</u> :** ( మత్తయిలో 9, మార్కులో 3, లూకాలో 3,)

మత్తయి. 8:27;12:23; 15:22; 20:30; 21:8-15; వాక్యములందు దావీదు కుమారుడు అను పదమును మనము కనుగొనవచ్చును. “ యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును, దాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును. ” యెషయా. 11:1; అని యెషయా ప్రవక్త ద్వారా పలుకబడిన మాట నెరవేరునట్లు యషువ మెస్సీయ దావీదు కుమారుడని పిలువబడినాడు. మత్తయి 1:1; రోమా. 1:7; వాక్యముల ప్రకారము దావీదు వంశమందు పుట్టినందువలన ఆయనకు దావీదు కుమారుడు అనెడి మాట “బిరుదే” తప్ప యషువ మెస్సీయను దావీదు కనలేదు. యషువ మెస్సీయ దావీదునకు “ సర్వాధికారి” లేక “ తండ్రి ” కీర్తన. 110 :1 - మత్తయి 22:41-44.

**<u>ఎలోహీం కుమారుడు</u>** ( మత్తయిలో 9, మార్కు 4, లూకా 10, యోహాను 9,) మత్తయి 4:3,6; 8:29; మార్కు 3:11; లూకా 4:3,4,41 వాక్యములలో ఎలోహీం కుమారుడనెడిమాట చూడగలము. సంఖ్యా 24:17 నందు బిలాము; కీర్తన 89:6 నందు ఏతాను; జెకర్యా 11:12-13 నందు జెకర్యా; యాకోబు 2 :19 నందు దయ్యములు; యోహాను 1:49 నతనియేలు; యోహాను 9:35-39 గ్రుడ్డివాడు; యోహాను 11:27 మార్త; లూకా 23:47 శతాధిపతి; మార్కు 14:60-61 నందు యషువ మెస్సీయ ; వీరంతా యషువ మెస్సీయను ఎలోహీం కుమారునిగా ఒప్పుకున్నారు. ఎలోహీంకి కుమారుండుట అసంభవము. యెషయా. 7:14; యెషయా. 54 :13 లందు ప్రవక్తయైన యెషయా ప్రవచించినట్టు యావెయే కుమారుడై వచ్చి బోధించుటను బట్టియు, రోమా1:7 బట్టి మహిమ ప్రభావములను బట్టి ఎలోహీం కుమారుడు, యషువ ఎలోహీం కుమారుని పోలినవాడని హెబ్రీ 7:3 తెలుపుతుంది; ఎలోహీం కుమారుడనేది యషువ మెస్సీయ నకు “బిరుదే.”

**<u>అద్వితీయ కుమారుడు</u> :** ( యోహానులో 4 సార్లు )

యోహాను. 1:14,18; 3:16,18; 1 తిమోతి 6:15; 1 యోహాను 4:9; వాక్యములలో అద్వితీయ కుమారుడను మాట చూడగలము. అద్వితీయ కుమారుడనగా అద్వితీయ దేవుడు లేక ఒకే ఒక్కడైన ఎలోహీం అని భావము. యషువ మెస్సీయ మనుష్యుడని యూదుల అభిప్రాయం. యషువమెస్సీయకు మనుష్య కుమారుడనేది ............................................ **బిరుదు**
యషువ మెస్సీయను దావీదు కుమారుడని పిలిచారు.
యషువ మెస్సీయకు దావీదు కుమారుడనేది........................ ”
యషువ మెస్సీయ ఎలోహీం కుమారుడనని యషువే
ప్రకటించు కున్నారు. యషువ మెస్సీయకు ఎలోహీం కుమారుడనేది ... ”
యషువ మెస్సీయ అద్వితీయుడని ఒప్పుకొనుము. యషువ మెస్సీయ అద్వితీయ కుమారుడనేది **వాస్తవము.**

## యషువ మెస్సీయ కుమారుడను రెండవ వ్యక్తి కానేకాడు.

“ క్రూడెన్స్ కంప్లీట్ కంకార్డెన్స్ ” లో అయితే యషువ మెస్సీయని వర్ణించిన వర్ణన విదానములు కనీసం 200 వరకూ ఉన్నాయి. వర్ణనలను, బిరుదులను అక్షరార్థముగా తీసుకుంటే సత్యమును గ్రహించుట కష్టము.

- నీ వాక్యము సత్యము యోహాను 17 : 17,
- నీ వాక్య సారాంశము సత్యము కీర్తనలు 119 : 160.

# తండ్రియైన యావె

యషువ మెస్సీయ ఎలోహీం కాదా ? యషువ మెస్సీయనకు వేరుగా తండ్రియనెడి మరొక ఎలోహీం ఉన్నాడా ?యనెడి ఆలోచనతో నూతన నిబంధన నుండి లేఖనములు పరిశీలించి సత్యమును గ్రహించి ఒప్పుకుందాము.

**1. యషువ మెస్సీయ స్వయముగా తండ్రి, తండ్రి, యనెడి మాటలు పలికినపుడు, ఆయనకు తండ్రి లేడని ఎవరు చెప్పగలరు ?** అని మీ అభిప్రాయమా ? యోహాను సువార్త ఒక్కదానియందే తండ్రియనెడి పదమును 109 మార్లు స్వయముగా యషువ మెస్సీయే ఉపయోగించినాడు. కాబట్టి యషువ మెస్సీయనకు తండ్రి ఉన్నాడని మతశాఖ క్రైస్తవులు అభిప్రాయపడుచున్నారు. ❊ యోహాను సువార్త 16:25 వాక్యము చదువుదాం. " **ఈ సంగతులు గూఢార్ధముగా మీతో చెప్పితిని; అయితే నేనిక యెన్నడును గూఢార్ధముగా మీతో మాట్లాడక తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియజెప్పు గడియ వచ్చుచున్నది.**" గమనించండి ఈ వాక్యము ప్రకారము.

**తండ్రి** యనెడి పదము – ఉపమానము (Parable)
– గూఢార్ధము (Veiled language)
– మరుగుమాట (Dark saying)
– అలంకార రూపము (Allegory)

అంతే తప్ప యషువ మెస్సీయనకు వేరుగా తండ్రి యనెడి మరొక ఎలోహీం లేదు. ఉపమానముగా వాడబడిన మాటను తీసికొని యషువ మెస్సీయనకు తండ్రి ఉన్నాడని వాదించుట క్రైస్తవుల అవిశ్వాసమునకు గుర్తు కాదా ?

**2. ఆదికాండము 4:18-19 వచనాల్లో** అబ్రహామునకు షాలేమురాజు ఎదురుపడ్డాడు. అతని పేరు మెల్కీ సెదకు అని తెలియజేసియున్నాడు. హెబ్రీ7:3 నందు మెల్కీ సెదకు అనునతడు ఎలోహీం కుమారుని పోలియున్నాడని తెలియజేయబడింది క్రొత్త నింబంధనలో యషువ మెస్సీయనకు ఎలోహీం కుమారుడని పేరు. దీనినిబట్టి అబ్రహామునకు మార్గములో ఎదురుపడినవాడు యషువ మెస్సీయేనని నిస్సందేహముగా నమ్మవచ్చును. హెబ్రీ 7:3 ప్రకారము యషువ మెస్సీయ లేక ఎలోహీం కుమారుడనబడిన **మెల్కీసెదకు** – తండ్రి లేనివాడు ,( భూసంబంధము గాని పంసంబంధము గాని)

–తల్లి లేనివాడు,
–వంశావళి లేనివాడు,
–జీవితకాలమునకు ఆది లేనివాడు,
–జీవమునకు అంతము లేనివాడు,
–ఎలోహీం కుమారుని పోలినవాడు.

ఈ వచనమును బట్టి మెల్కీసెదకు యషువ మెస్సీయేననియు, ఆయన తండ్రి లేనివాడైయుండి ఆది అంతము లేని ఎలోహీం అయి యున్నాడు.

**3.యషువ మెస్సీయనకు తండ్రి లేనియెడల ఎందుకు తండ్రి ! అని ప్రార్థించాడు ?** అనెడి తలంపు మనకు తప్పక వచ్చును. ఎందునిమిత్తమాయన అట్లు ప్రార్థించినాడో లేఖనములను పరిశీలించెదము.

లూకా. 23:34 నందు తండ్రీ వీరేమి చేయుచున్నారు వీరెరుగరు కనుక వీరిని క్షమించమని యషువ మెస్సీయ మ్రాను మీద పలికినట్లున్నది.

యెషయా53:12 నందుగల " అనేకుల పాపమును భరించుచూ తిరుగుబాటు చేసిన వారిని గూర్చి విజ్ఞాపనము చేసెను" అను ప్రవచనము నెరవేరవలెనని యషువ మెస్సీయ అట్లు ప్రార్థించినట్టు గ్రహింపదగును.

మత్తయి సువార్త 27:46 నందు ఏలీ ఏలీ లామా సబాక్తానీ లేక నా ఎలోహా నా ఎలోహా నన్నెందుకు చెయ్యి విడిచితివని యషువ పలికినట్టున్నది. కీర్తన. 22:1 నందలి నా ఎలోహా నా ఎలోహా నీవు నన్నేల విడనాడితివి అను ప్రవచనము నెరవేరుటకే యషువ మెస్సీయ ఆమాట పలికియున్నాడు.

లూకా సువార్త23:45 నందు–తండ్రీ నీచేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నానని పలికినట్లున్నది కీర్తన 31:4 నందు నా ఆత్మను నీ చేతికప్పగించుచున్నాను అను ప్రవచనము నెరవేరునట్టు యషువ మెస్సీయ అలాగు పలికినాడు.

లూకా 22:44 నందు – మోషే ధర్మశాస్త్రములోను, ప్రవక్తల గ్రంధములలోను, కీర్తనలలోను, నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినపుడు మీతో చెప్పినమాటలు నెరవేరినవని పునరుద్దానుడైన యషువ తన శిష్యులకు తెలిపినాడు. పరలోకంలో వేరొక తండ్రి ఉన్నాడని యషువ మెస్సీయ తన తండ్రికి ప్రార్థించలేదు గాని లేఖనములు నెరవేరుటకే తండ్రీ అని మ్రాను మీద ప్రార్థించియున్నాడు. కాబట్టి యషువ మెస్సీయకు వేరొక తండ్రి ఉన్నాడని భావించవద్దు.

**4.శిష్యులలో ఒకరైన తోమాకు యోహాను సువార్త 14:7** వాక్యములో ఇచ్చిన జవాబు గ్రహించండి." మీరు నన్ను ఎరిగియుంటే నా తండ్రిని ఎరిగియుందురు; ఇప్పటినుండి మీరాయనను ఎరుగుదురు, ఆయనను (అనగా తండ్రిని) చూచి యున్నారని చెప్పెను. " గమనించండి యషువ మెస్సీయే –తండ్రియైన ఎలోహీం కానియెడల యషువ మెస్సీయను చూచినయెడల తండ్రిని చూచినట్టు ఎట్లగును ? కొలస్సి 2:9; ప్రకారము యావెతత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా యషువ మెస్సీయ నందు నివసించుచున్నది. కావున యషువ మెస్సీయను చూడటమే, తండ్రిని చూచినట్టు ఏలయనగా యషువ మెస్సీయ తండ్రియైయున్నాడు.

**5. యోహాను సువార్త 8:23-24 చదువుదాం.** ఈ వచనమునందలి మాటలు యూదులతో యషువ మెస్సీయ మాట్లాడిన సందర్భములోనివి. అప్పుడాయన – మీరు క్రిందివారు, నేను పైనుండువాడను; మీరు యీ లోకసంబంధులు, నేను యీ లోకసంబంధుడను కాను. కాగా మీపాపములలోనే యుండి చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయన నని మీరు విశ్వసించనియెడల మీరు మీ పాపములో యుండి చనిపోవుదురని వారితో చెప్పెను. (పూర్తి సందర్భము యోహాను. 8:23-27),

నేను – ఆయనను – అనగా – ఎవరని అర్ధము ?

శరీరంలో యషువ అను నామములో కనబడుచున్న నేను, పైనుండువాడను లేక యావెను. ఈ ప్రకారము మీరు నమ్మనియెడల మీరు పాపక్షమాపణ లేకుండగనే చనిపోవుదురని ఆ మాటయొక్క భావము. ఎందుకనగా ఎఫెసి.4:6 అందరికి తండ్రియైన ఎలోహీం ఒక్కడే. ఆయన అందరికీ పైగానున్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నవాడు అని తెలియజేయుచున్నది. నేను ఆయనను అనగా యషువే – తండ్రియైన యావె యని భావించుట నిరాక్షేపమై యున్నది.

**6.తండ్రి అని యషువ దేనిని సంభోదించినట్టు ?**

**ఎ.** యోహాను సువార్త. 4:23-24 వాక్యములను పరిశీలనగా చదువుదాం. (ఈ సందర్భము యషువ మెస్సీయ – సమరయ స్త్రీతో మాట్లాడినది.)

"అయితే యదార్ధముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను, తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది, అదియిప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలయునని తండ్రి కోరుచున్నాడు. ఎలోహీం ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోనూ, సత్యముతోనూ ఆరాధింపవలెను." ఈ వచనాల్లో గమనించండి.

**ఎలోహీం=ఆత్మ**

ఆత్మ – అనగా – తండ్రి. కాబట్టి మునుపు తాను విడిచివచ్చిన మహిమ స్థితిని(SPIRIT OF FORM) తండ్రియని సంభోదించినాడు తప్ప తండ్రి యనబడు

వేరొకవ్యక్తి లేనేలేదు.

**బి.** యోహాను సువార్త14:28 నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను.

లూకా సువార్త 24:25 మెస్సీయ ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యముకాదా ? అనెను.

యషువ మహిమలో ప్రవేశించుటయే తండ్రి యొద్దకు వెళ్ళుట మహిమ స్థితినే తండ్రియని యషువ సంభోదించిరి.

**సి.** 1 తిమోతి 3:16 యషువ మెస్సీయ ఆరోహణుడై తేజోమయుడయ్యెను.
Yashua Messiah is take up in Glory.
యషువ – మహిమలో ప్రవేశించడమే తండ్రియొద్దకు వెళ్ళడము. లేక మహిమనే – తండ్రియని యషువ సంభోదించినట్టు. అంతేతప్ప తండ్రియనబడు వేరొకవ్యక్తి ప్రత్యేకముగా లేదు; యషువే–తండ్రి; తండ్రియే–యషువ; యషువే–యావె.

**తండ్రి యనెడి మరుగుమాట యషువ ఎందుకు ఉపయోగించాడు?**

యెషయా 8:14–15 వాక్యములు చదువుదాం. అయితే “ ఆయన ఇశ్రాయేలు యొక్క రెండు కుటుంబములకు తగులురాయిగను అభ్యంతరము కలిగించు బండగాను ఉండును, యెరూషలేము నివాసులకు బోనుగాను చిక్కువలగాను ఉండును. అనేకులు వాటికి తగిలి తొట్రిల్లుచు పడి కాళ్ళు చేతులు విరిగి చిక్కుబడి పట్టుబడుదురు. ” ఇదే వాక్యము 118వ. కీర్తన 22 నందు “ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను ” పై రెండు వచనములను కలుపుచూ పేతురు తన మొదటి పత్రిక 2:7 నందు ఉదహరించాడు. కాబట్టి పై వాక్యములను బట్టి ఇశ్రాయేలీయుల కేమి, అన్యజనాంగమునుండి రక్షింపబడినవారి కేమి యషువ మెస్సీయ

1. తగులురాయి.
2. అభ్యంతరపు బండ
3. బోను
4. చిక్కువల.
5. నిషేధించిన రాయి
6. మూలకు తలరాయి.

అయి ఉన్నట్టు చూచు చున్నాము. యషువ మెస్సీయ తమ ఎలోహీం అయిన యావె కాదని యూదులు అభిప్రాయపడి ఆయనను చంపవెదికారు వాక్యములు చూడండి – యోహాను సువార్త 10:30–33 వాక్యములు, నేనును తండ్రియు ఏకమై యున్నాము, అని యషువ చెప్పగానే ఈయన మానవుడైయుండి ఎలోహీంతో సమానుని చేసికొనుచున్నాడని భావించి యూదులాయనను చంపవెదికినారు.

యోహాను సువార్త. 8:41–43 వాక్యములు చూడండి. ఎలోహీం మీ తండ్రి యైతే మీరు నన్ను ప్రేమింతురు అని యషువ మెస్సీయ – యూదులతో చెప్పడము, నేనే తండ్రియైన మీ ఎలోహీం అని చెప్పడము కాదంటారా ?
యోహాను సువార్త 15:22–25 వాక్యములు. యెషయా 54:13; నన్ను ద్వేషించువాడు నా తండ్రిని కూడా ద్వేషించుచున్నాడు. నన్నును నా తండ్రిని చూచి ద్వేషించుచున్నారు అని యూదులమీద నిందారోపణ యషువ చేసియున్నాడు. యషువను చూడటమే తండ్రిని చూడడం, యషువను ద్వేషించడమే తండ్రిని ద్వేషించడమని యీ వాక్యముల భావము. అయితే యూదులు శరీరకంగా యషువను గూర్చి యోచించారేతప్ప ఆయన మాటలయందు వారెంతమాత్రమునూ లక్ష్యముంచలేదు. చివరికి యషువను గూర్చి అభ్యంతరపడి, ఆయనను మ్రానుకు అప్పగించి, ఆయన ఎవరో గ్రహించకుండగనే ఆయనను దూరం చేసికున్నారు. చివరికి యెషయా ప్రవక్త చెప్పినట్టు యూదులు తొట్రిల్లపడి కాళ్ళు చేతులు విరిగి, చిక్కుబడి పట్టబడిన వారైనట్టు వ్యర్థులైపోయారు. తమ ఎలోహీంకి వారు దూరమైయారు.

అన్యజనాంగమునుండి రక్షింపబడితిమని చెప్పుకొనుచున్న క్రైస్తవసమాజం ఎట్లు యషువ మెస్సీయను అభ్యంతరపు బండగాను, తగులురాయిగాను చేసికొని కాళ్ళు చేతులు విరగగొట్టుకొని పట్టుబడి చిక్కబడిరో, ఎట్లు యషువ మెస్సీయ మాటలు బోనుగాను, చిక్కువలగాను చేసికొనిరో కొంత మట్టుకు వివరించుకుందాము.
బైబిలు గ్రంథమునందు గల తండ్రి, కుమార, పరిశుద్ధాత్మయను మాటలను తీసికొని యావె తత్వములో ముగ్గురు ప్రత్యేక వ్యక్తులున్నారని భావించుచున్నారు.

యావె – తండ్రియైన ఎలోహీం అనియు,

యషువ మెస్సీయ – కుమారుడైన ఎలోహీం అనియు,

మెస్సీయ ఆత్మ – పరిశుద్ధాత్మ ఎలోహీం అనియు, నమ్మి బోధించుకొనుచున్నారు. నేనును – తండ్రియు ఏకమైయున్నాము, అని, యషువ మెస్సీయ చెప్పియున్నాడు తప్ప నేనును తండ్రియు పరిశుద్ధాత్ముడును ముగ్గరమూ ఏకమైయున్నాము అని యెచ్చటనైనా యషువ సర్వాధికారి చెప్పియున్నాడా ? ఎచ్చటనూ చెప్పలేదు. అపోస్థులులు ఏ పత్రికలోనైనా ఎలోహీం అనగా ముగ్గురు వ్యక్తులని బోధించారా ? ఎచ్చటనూ బోధించలేదు. అనాదికాలమునుండి తండ్రి కుమార పరిశుద్ధాత్మయను ముగ్గురు ప్రత్యేక వ్యక్తులుగా విడదీయబడని ఐక్యతలో ఒక్కటైయున్నారని చెప్పుటకు వాక్యాధారమేమైనా ఉన్నదా ? ఎంతమాత్రమునూ లేదు. ఎలోహీం అనగా ముగ్గురు వ్యక్తులనెడి ఆలోచన బబులోనులో పుట్టింది; గ్రీకు తత్వవేత్తల ఆలోచనలో పెరిగింది; రోమన్ కేథలిక్‌ల ద్వారా వ్యాప్తిలోనికి వచ్చింది; లోకమునందలి మతశాఖ క్రైస్తవులద్వారా ప్రకటించబడుతూ ఉంది. **ఒక్కడైయున్న ఎలోహీంకి రావలసిన మహిమను దొంగిలించుటకు త్రిత్వము సాతాను క్రైస్తవులకు పన్నిన ఉచ్చు మాత్రమే.** యషువ మెస్సీయను ఒక ప్రక్క ఎలోహీంగా అంగీకరిస్తూ మరొకప్రక్క కుమారుడను రెండవ వ్యక్తిగా ప్రకటించడం ఎంత ఘోరమో, ఆలోచించవద్దా ? యెషయా గ్రంథము 8:14 వాక్య ప్రకారము క్రైస్తవశాఖలందరూ తండ్రి కుమార పరిశుద్ధాత్మయను మాటలను అభ్యంతరపు బండలుగాను, తగులురాయిగాను చేసికొని ఎలోహీం యొక్క ఏకత్వమును, యషువ మెస్సీయ నామమునందలి బాప్తిస్మమును నిరాకరించి తొట్రిల్లిపడి కాళ్ళు చేతులు విరిగి చిక్కుబడి పట్టుబడినవారైనారు. యషువ మెస్సీయ నామము ఇట్టి వారికి అభ్యంతరపు బండగాను, తగులురాయిగాను అగుట ఎంతైనా విచారకరము.

**సత్యమునకై పోరాటం అను ఈ పత్రిక కేవలం గొఱ్ఱెల కొరకే**



కుక్కలు



పందులు



గొఱ్ఱెలు

పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి. మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి. (మత్తయి 7:6) గొఱ్ఱెలకు జీవము కలుగటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 10:10)